నమస్తే తెలంగాణ
సూర్యాపేట
5 | నల్లగొండ, ఆదివారం 21 జనవరి 2024 | SURYAPET

పట్టని పట్టభద్రులు

- ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదుపై అనాసక్తి
- నియోజకవర్గ వ్యాప్తంగా 72,408 మంది దరఖాస్తు
- గత ఎన్నికల్లో 5.05లక్షల మంది ఓటర్లు
- ఓటు నమోదుకు వచ్చే నెల 6వరకు అవకాశం
- ఓటు హక్కు నమోదుపై జిల్లా యంత్రాంగం విస్తృత ప్రచారం

నల్లగొండ ప్రతినిధి, జనవరి 20 (నమస్తే తెలంగాణ) : నల్లగొండ – వరంగల్ – ఖమ్మం శాసన మండలి నియోజకవర్గంలోని పట్టభద్రులకు ఓటు హక్కు నమోదు పట్టడం లేదు. గత నెల 30 నుంచి దరఖాస్తులకు అవకాశం కల్పించినా పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఫిబ్రవరి 6వరకు తుది గడువు ఉండగా.. ఇప్పటి వరకు 72,408 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. దీంతో నియోజకవర్గ పరిధిలోని జిల్లాల అధికారులు రంగంలోకి దిగారు. అర్హులైన పట్టభద్రులంతా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో 5.05లక్షల మంది ఓటర్లుగా నమోదు కాగా, ప్రస్తుతం చాలా తక్కువగా దరఖాస్తు చేసుకున్నారు.

2021లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గెలుపొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నిక జరిగే ప్రతిసారీ పట్టభద్రులంతా తిరిగి ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాల్సిందే. ఈ క్రమంలో రానున్న ఉప ఎన్నిక కోసం గత నెల 30నుంచి వచ్చే నెల 6 వరకు అర్హులైన పట్టభద్రులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం ఉంది. కానీ.. శనివారం నాటికి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 72,408 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. 12 జిల్లాలు, 23 రెవెన్యూ డివిజన్లు, 191 మండలాలతో విస్తరించి ఉన్న పట్టభద్రుల నియోజకవర్గంలో భారీ సంఖ్యలో పట్టభద్రులు ఉన్నా ఓటు నమోదుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఓటు నమోదుకు 16 రోజులు మాత్రమే మిగిలి ఉండగా.. మరో లక్ష నుంచి లక్షన్నర దరఖాస్తులు వస్తే ఎక్కువేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2021 మార్చిలో జరిగిన ఎన్నిక కోసం అన్ని పార్టీలు, ఆశావహులు రంగంలోకి దిగడంతో రికార్డు స్థాయిలో 5,05,565 మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2015 మార్చిలో జరిగిన ఎన్నికల్లో 2,81,138 మంది ఓటర్లుగా ఉన్నారు. ప్రస్తుతం ఉప ఎన్నిక కావడంతో ఏ మేరకు ఓటర్ల నమోదు జరుగుతుందో వేచి చూడాలి. పట్టభద్రుల ఓటు నమోదుపై రాజకీయ పార్టీలు, పోటీ చేయాలనుకునే ఆశావహులు దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది. మరోవైపు జిల్లాల వారీగా అధికారయంత్రాంగం ఓటు హక్కు దరఖాస్తుపై విస్తృత ప్రచారం కల్పించేందుకు రంగంలోకి దిగింది. శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన మీడియా సమావేశం నిర్వహించి అర్హులైన పట్టభద్రులంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జిల్లాల వారీగా ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు

జిల్లా	దరఖాస్తులు
సిద్దిపేట	865
నల్లగొండ	12,832
సూర్యాపేట	8,623
యాదాద్రి	6,139
జనగాం	3,509
మహబూబాబాద్	5,335
వరంగల్	5,077
హనుమకొండ	4,700
భూపాలపల్లి	2,164
భద్రాద్రి	5,197
ఖమ్మం	16,816
ములుగు	1,151
మొత్తం	**72,408**

సజావుగా జవహర్ నవోదయ పరీక్ష

కొండమల్లేపల్లిలో పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు

రామగిరి, జనవరి 20 : జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశాలకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష సజావుగా ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2,254 మంది విద్యార్థులకు గానూ 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 1,657 మంది హాజరై పరీక్ష రాశారు. 597 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలను జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి పర్యవేక్షించారు. 12 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 12 మంది అబ్జర్వర్లు, 12 మంది రూట్ ఆఫీసర్లను నియమించి ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు డీఈఓ తెలిపారు.

పర్సన్ ఇన్‌చార్జీలా.. ప్రత్యేక అధికారులా?

ఫిబ్రవరి ఒకటితో ముగియనున్న పంచాయతీ పాలకవర్గాల గడువు

నల్లగొండ, జనవరి 20 : ప్రస్తుత గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు పది రోజులే ఉండగా.. కొత్త పాలకవర్గాల ఎన్నికకు ఇప్పటి వరకు ప్రకటన వెలువడలేదు. దీంతో ఇప్పట్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదు. ఫిబ్రవరి 1తో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. ఈ క్రమంలో పల్లెల్లో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగించనున్నారా.. సర్పంచులను పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించి మరి కొంత కాలం నెట్టుకురానున్నారా? అనేది ఈ నెలాఖరుకు తేలనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి పల్లె పోరుకు పోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. హామీల అమలు కోసం ఇటీవల ప్రజాపాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించింది. ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం ఆరింటిని అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే.. అప్పటికే పార్లమెంట్ ఎన్నికలు రానుండగా. వాటి తర్వాత పంచాయతీ పోరుకు వెళ్లే అవకాశముంది.

ఆరు గ్యారెంటీల అమలు తర్వాతే..

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. వాటిని అమలు చేయక ముందే ఎన్నికలు వస్తే మాట తప్పిన ప్రభుత్వంగా నిలిచే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. ఇప్పటికే రెండింటిని అమలు చేస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం.. మార్చి మొదటి వారం నాటికి మరో నాలుగు గ్యారెంటీలు అమలు చేయాల్సి ఉన్నది. అందులో భాగంగానే ఇటీవల ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించింది. గ్యారెంటీలు అమలు చేసి ఎన్నికలకు వెళ్దామనే ఆలోచనలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తుంది. ఈ లోగా పార్లమెంటు ఎన్నికలు వచ్చే చాన్స్ ఉన్నందున పంచాయతీ పోరు జూన్ లేదా జూలైలో జరిగే అవకాశం ఉంది.

రిజర్వేషన్లు పాతవా.. కొత్తవా?

ఆరు గ్యారెంటీల అమలు, పార్లమెంటు ఎన్నికల తర్వాతనే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ రిజర్వేషన్లు పాతవా.. కొత్తవి చేసి నిర్వహిస్తారా? అనే చర్చ పల్లెల్లో జోరుగా జరుగుతుంది. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గత ఎన్నికల ముందు చేసిన రిజర్వేషన్లను రెండు సార్లు అమలు చేయాలని కేసీఆర్ ప్రభుత్వం అప్పట్లో అసెంబ్లీలో చట్టం చేసింది. దాన్ని ఈ సారి కూడా అమలు చేయాల్సి ఉన్నది. కొత్త ప్రభుత్వం ఈ రిజర్వేషన్లు మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. పాత రిజర్వేషన్లు అయితే పార్లమెంటు ఎన్నికల తర్వాత జూన్ లేదా జూలైలో పల్లె పోరు జరుగనుంది. రిజర్వేషన్లు మార్చాలంటే మాత్రం మరోసారి చట్టం చేయాల్సి ఉన్నందున ఎన్నికలు మరికొంత ఆలస్యం కానున్నాయి. ఇదిలా ఉండగా బీసీ కమిషన్ ఇటీవల మూడు దఫాలుగా రాష్ట్రంలో గ్రామాల వారీగా సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వివరాలు అడిగి బీసీ కోటా కింద ఏ మేరకు అమలు చేశారనే కోణంలో పరిశీలన చేసింది. పల్లె పోరును దృష్టిలో పెట్టుకొని ఎలక్షన్ కమిషన్ టీ పోల్ యాప్‌లో ఎన్నికల సిబ్బంది వివరాలు అప్‌డేట్ చేయమని పంచాయతీరాజ్ యంత్రాంగాన్ని ఆదేశించింది. ఇదే సంవత్సరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,740 పంచాయతీలు

నోటిఫికేషన్ రానందున పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే!

ఆరు గ్యారెంటీల అమలు తర్వాత ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో కాంగ్రెస్ సర్కార్

ఆ లోపు పార్లమెంట్ ఎన్నికలు వచ్చే చాన్స్.. జూన్ తర్వాతే పల్లె పోరు

రిజర్వేషన్లు మార్చాలంటే మరి కొంత సమయం పట్టే అవకాశం

పల్లెల్లో ప్రత్యేక పాలన

గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాల గడువు ముగుస్తుండటంతో ఆయా గ్రామాల్లో ప్రత్యేక పాలన చేపట్టే అవకాశం ఉంది. నల్లగొండ జిల్లాలో 844, సూర్యాపేటలో 475, యాదాద్రి భువనగిరిలో 421.. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 1,740 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా జిల్లాల్లో 2019 జనవరి 24, 27, 30 తేదీల్లో రెవెన్యూ డివిజన్ల వారీగా మూడు దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఎన్నికైన పాలక వర్గాలు ఫిబ్రవరి 2న సమావేశం నిర్వహించి కొలువు దీరగా.. ఫిబ్రవరి ఒకటితో వాటి గడువు ముగియనుంది. ఆ లోపే మళ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నది. ఎన్నికల నిర్వహణకు కనీసం నెలన్నర ముందే ప్రభుత్వం సిద్ధమైతే ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసేది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన వెలువడనందున ప్రస్తుతం ఎన్నికలు జరిగే అవకాశం లేదని స్పష్టంగా తెలుస్తుంది. పంచాయతీల పదవీ కాలం పది రోజులే ఉన్నందున మరో ఆరు నెలలు పొడిగించాలని ప్రస్తుత పాలక వర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. సర్పంచుల అభ్యర్థన మేరకు వారికే కొంత కాలం సమయమిచ్చి పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమిస్తుందా.. లేదా ప్రత్యేక అధికారులతో పాలన సాగిస్తుందా? అనేది ఈ నెల చివరి నాటికి తెలుస్తుంది. స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తే మండల స్థాయి అధికారికి బాధ్యత ఇవ్వనుంది.

బీసీ రిజర్వేషన్లు ఇవ్వమని కమిషన్ అడిగింది

జిల్లాలో 2019 జనవరి చివరి వారంలో సర్పంచ్ ఎన్నికలు జరుగగా.. ఫిబ్రవరి 1తో ప్రస్తుత పాలక వర్గాల గడువు ముగుస్తుంది. అప్పటి వరకు ఎన్నికలు జరుగకపోతే ప్రత్యేక అధికారుల పాలన లేదా పర్సన్ ఇన్‌చార్జిల పాలనా అనేది ప్రభుత్వం నిర్ణయించనుంది. జిల్లాలో 2006, 2013, 2019 సర్పంచ్ ఎన్నికల్లో బీసీ సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వివరాలు ఇటీవలే బీసీ కమిషన్ ఇవ్వాలని ఆదేశిస్తే వాటి వివరాలు సేకరించి అందజేశాం. అదేవిధంగా ఎన్నికల కమిషన్ సైతం ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవాలనే ఆలోచనతో ఎలక్షన్ సిబ్బంది వివరాలు టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయమని అడిగింది. సర్పంచ్ ఎన్నికలపై మాత్రం ప్రభుత్వం నుంచి గానీ ఎన్నికల కమిషన్ నుంచి గానీ ఎలాంటి ఆదేశాలు రాలేదు.
– దేప విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, నల్లగొండ

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- ఫిబ్రవరి 6వరకు అవకాశం : కలెక్టర్ హరిచందన

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ కలెక్టర్ హరిచందన

నల్లగొండ, జనవరి 20 : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టభద్రుల శాసన మండలి ఓటరు జాబితాను కొత్తగా రూపొందించనున్నారని, గత ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు అర్హులని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన వారు స్థానికులై ఉంటే దరఖాస్తులను ఆర్డీఓ లేదా తాసీల్దార్ కార్యాలయాల్లో స్వయంగా లేదా ceotelangana.nic.inలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఫిబ్రవరి 6వరకు స్వీకరించి ఫిబ్రవరి 24న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14వరకు స్వీకరించి మార్చి 29 వరకు పరిశీలిస్తారని, ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు అన్ని జిల్లాలు కలిపి 77,579 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా పార్లమెంట్‌కు జరుగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా శని, ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నందున బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ మోతీలాల్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎలక్షన్స్ డీటీ విజయ్ పాల్గొన్నారు.

అయోధ్య రాముడి దర్శనానికి ప్రత్యేక రైళ్లు

- ఈ నెల 29 నుంచి మార్చి 3 వరకు సేవలు

పెద్దపల్లి, జనవరి 20 (నమస్తే తెలంగాణ) : అయోధ్య రాములవారి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం ఈ నెల 22న జరుగనుండగా.. రైల్వే శాఖ మన రాష్ట్రం నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నది. ఈ నెల 29 నుంచి మార్చి 3వ తేదీ వరకు అయోధ్య ధాం రైల్వే జంక్షన్‌కు సికింద్రాబాద్, కాజీపేట, జాల్నా నుంచి ఆస్థా స్పెషల్ సర్వీసులు నడుపాలని నిర్ణయించి, వాటి వివరాలు వెల్లడించింది.

సికింద్రాబాద్ జంక్షన్ పరిధిలో..

సికింద్రాబాద్ జంక్షన్ నుంచి అయోధ్య ధాం జంక్షన్‌కు రైలు (07221)ను నడుపనున్నారు. ఇది ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 29వ తేదీ వరకు మొత్తం 16 ట్రిప్పులు నడుస్తుంది. జనవరి 29, 31, ఫిబ్రవరి 2, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29 తేదీల్లో సాయంత్రం 4 :45 గంటలకు సికింద్రాబాద్ జంక్షన్ నుంచి బయల్దేరుతుంది. మార్గమధ్యలో కాజీపేట జంక్షన్‌కు సాయంత్రం 6:20 గంటలకు, పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7:38కు, రామగుండానికి రాత్రి 8 గంటలకు వచ్చి, రెండ్రోజుల ప్రయాణం తర్వాత ఉదయం 3:30 గంటలకు అయోధ్యకు చేరుకుంటుంది. తిరిగి అయోధ్య నుంచి సికింద్రాబాద్ జంక్షన్ వరకు రైలు (07222) ఫిబ్రవరి 1, 3, 5, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28, మార్చి 1, 3 తేదీల్లో నడుస్తుంది. ఇది అయోధ్య నుంచి మధ్యాహ్నం 2:20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 10:30 గంటలకు సికింద్రాబాద్ జంక్షన్‌కు చేరుకుంటుంది. మార్గమధ్యంలో రామగుండానికి సాయంత్రం 06:30, పెద్దపల్లి జంక్షన్‌కు 7గంటలకు, కాజీపేట జంక్షన్‌కు 8:08 గంటలకు చేరుకుంటుంది.

కాజీపేట జంక్షన్ పరిధిలో..

కాజీపేట నుంచి అయోధ్య ధాం జంక్షన్ రైల్వే స్టేషన్‌కు రైలు (07223) ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు వారంలో మూడు రోజులు మొత్తం 15 ట్రిప్పులు నడుస్తాయి. జనవరి 30, ఫిబ్రవరి 1, 3, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28 తేదీల్లో కాజీపేట జంక్షన్ నుంచి సాయంత్రం 06:20 గంటలకు బయల్దేరుతుంది. పెద్దపల్లి జంక్షన్‌కు రాత్రి 7:38 కు, రామగుండానికి 8 గంటలకు చేరుకుంటుంది. రెండ్రోజుల ప్రయాణం తర్వాత ఉదయం 3:35 గంటలకు అయోధ్య జంక్షన్ చేరుకుంటుంది. అయోధ్య జంక్షన్ నుంచి కాజీపేట జంక్షన్‌కు రైలు (07224) ఫిబ్రవరి 2, 4, 6, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29, మార్చి 2 తేదీల్లో మొత్తం15 ట్రిప్పులు నడుస్తాయి. ఇది అయోధ్య నుంచి మధ్యాహ్నం 2:20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు రాత్రి 9 గంటలకు కాజీపేట జంక్షన్‌కు చేరుకుంటుంది.

జాల్నా నుంచి..

జాల్నా నుంచి అయోధ్య ధాం జంక్షన్‌కు (వయా పర్భని–పూర్ణా–నాందేడ్–నిజామాబాద్ – కరీంనగర్–పెద్దపల్లి–బల్లార్షా మీదుగా) రైలు (07649) ఫిబ్రవరి 4న నడుస్తుంది. ఉదయం 09:30 గంటలకు జాల్నా రైల్వే స్టేషన్ నుంచి బయల్దేరి బాసరకు మధ్యాహ్నం 3:15 గంటలకు, నిజామాబాద్‌కు సాయంత్రం 4కు, కోరుట్లకు 5:18కు, లింగంపేట్ జగిత్యాలకు 5:50కు, కరీంనగర్ రైల్వే స్టేషన్‌కు 6:45కు, పెద్దపల్లి జంక్షన్‌కు 7:35కు, రామగుండానికి 8గంటలకు చేరుకొని 6న ఉదయం 3:35 గంటలకు అయోధ్య చేరుకోనున్నది. అయోధ్య ధాం జంక్షన్ నుంచి జాల్నా వరకు రైలు (07650) ఫిబ్రవరి 6న నడుస్తుంది. అక్కడ మధ్యాహ్నం 2:20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు శుక్రవారం ఉదయం 6 గంటలకు జాల్నా రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది. మార్గమధ్యంలో రామగుండానికి సాయంత్రం 7:25 గంటలకు, పెద్దపల్లి జంక్షన్‌కు 7:55కు, కరీంనగర్ రైల్వే స్టేషన్‌కు రాత్రి 8:35కు, లింగంపేట్ జగిత్యాల రైల్వే స్టేషన్‌కు రాత్రి 9:20కు, కోరుట్లకు రాత్రి 9:50కు, నిజామాబాద్ జంక్షన్‌కు రాత్రి 11:10కు, బాసర రైల్వే స్టేషన్‌కు 11:53 గంటలకు చేరుకుంటుంది. మరుసటి రోజు 6గంటలకు జాల్నా రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది. ఈ రైళ్లలో 20 స్లీపర్ కోచ్ బోగీలు, 2 సాధారణ బోగీలు ఉండనున్నాయి.

శాస్త్రోక్తంగా యాదగిరీశుడి నిత్య తిరుకల్యాణం

యాదగిరిగుట్టలో స్వామివారి నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జనవరి 20 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి నిత్య తిరుకల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. శనివారం ఉదయం స్వామివారికి సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు కల్యాణ మూర్తులకు గజవాహన సేవ నిర్వహించారు. వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హవనం జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు కల్యాణోత్సవ సేవ జరిపారు. స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణ తంతు జరిపారు. విశ్వక్సేనారాధన, స్వస్తీవాచనం కార్యక్రమాలతో కల్యాణాన్ని ప్రారంభించారు. సుమారు గంటన్నరపాటు సాగిన వేడుకల్లో భక్తులు పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులు నారసింహుడిని దర్శించుకున్నారు. స్వామివారి నిత్యోత్సవాలు తెల్లవారుజాము నుంచే మొదలయ్యాయి. ఉదయం సుప్రభాత సేవతో నారసింహుడిని మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన జరిపారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు తిరువీధి సేవోత్సవం నిర్వహించారు. భక్తులు దర్బార్ సేవలో పాల్గొని తరించారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు వైభవంగా జరిగాయి. స్వామివారిని సుమారు 16 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.27,69,587 ఆదాయం సమకూరినట్లు ఈఓ రామకృష్ణారావు తెలిపారు.

స్వామివారి సేవలో ప్రముఖులు..

స్వామివారి కల్యాణంలో జిల్లా అదనపు న్యాయమూర్తి మారుతీదేవి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. సీఎంఓ చంద్రశేఖర్‌రెడ్డి స్వామివారి సేవలో పాల్గొని తరించారు. కుటుంబసమేతంగా ఆలయానికి చేరుకున్న వారు నిత్య తిరుకల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం పంచనారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికి దర్శనం అనంతరం స్వామివారి వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు ప్రసాదం అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 20 : నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో రైతులు బోరుబావులు, చెరువుల కింద 30 శాతం వరి పంటను సాగు చేసినట్లు తెలిపారు. భూ గర్భజలాలు అడుగంటిపోవడంతో పంటచేలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. పంటలను కాపాడేందుకు ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని కోరారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లో 524 అడుగుల నీటిమట్టం ఉందని, అందులోంచి 15 టీఎంసీలను వాడుకునే అవకాశం ఉంటుందన్నారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆల్మట్టి ద్వారా నీటిని విడుదల చేయించాలని కోరారు. నీటి విడుదలపై ప్రభుత్వం స్పందించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి, రామ్మూర్తి, అంజద్ పాల్గొన్నారు.

అత్యాధునిక వసతులతో యాదాద్రి స్టేడియం

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 20 : అత్యాధునిక వసతులతో యాదాద్రి మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం చేపట్టి రాష్ట్రంలో యువత భవితకు బంగారు బాటలు వేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సచివాలయంలోని తన కార్యాలయంలో క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరెక్టర్ శ్రీలక్ష్మి, క్రీడా శాఖ అధికారులతో రాయగిరి మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియం, కాంప్లెక్స్ నిర్మాణ పురోగతిపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్టేడియానికి సంబంధించిన డిజైన్లను పరిశీలించిన మంత్రి.. అత్యాధునిక వసతులతో కూడిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి తగిన నిధులు సమీకరించేందుకు రెండు మూడు రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేయాలన్నారు. ఖేలో ఇండియా పథకంలో భాగంగా స్టేడియం నిర్మాణానికి నిధులు తీసుకొచ్చేలా కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాగూర్‌తో మాట్లాడుతానని చెప్పారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ శంకరయ్య, స్పోర్ట్స్ అథారిటీ డీఈ అశోక్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ధనుంజయ పాల్గొన్నారు.

కేశంనేనిపల్లి రేషన్ షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

రేషన్ దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ సోదాలు

- కేశంనేనిపల్లి డీలర్‌పై 6ఏ కేసు నమోదు

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 20 : మండలంలోని పలు రేషన్ షాపుల్లో సివిల్ సప్లయ్ స్టేట్ టాస్క్ ఫోర్స్, విజిలెన్స్ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో కేశంనేనిపల్లి రేషన్ డీలర్ రాకేశ్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారి కమాల్‌పాషా మాట్లాడుతూ రేషన్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొద్ది రోజులుగా పౌరసరఫరాల దుకాణాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రేషన్ డీలర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని జిల్లా అధికారుల